# రైలు కదిలింది

కె.లవితాచలం



ప్లాటుఫారంమీద రైలాగింది. రైలు కదలక ముందే సామాన్లతోపాటు రైలు ఎక్కాలని తాపత్రయపడుతున్నారు జనం. తోసుకు తోసుకు ఎక్కుతున్నారు. ఎవరిమటుకు వాళ్ళకి తామే ముందు ఎక్కి చోటుచేసుకోవాలని తాపత్రయ పడుతున్నారు.

"శాంతా!" అని దూరంగా ఒక

తియ్యటి కంఠంవినిపించింది ప్లాటుఫారం మీద నుంచి ఆదరాబాదరా సామాన్లు రైల్లో ఎక్కిస్తున్న శాంత తలెత్తి చూసింది ఎవరూ కనిపించలేదు. మళ్ళీ అదే పిలుపు. ఈసారి దూరంగా కాదు దగ్గరగా. మళ్ళీ తలెత్తి చూసింది ఆశ్చర్యపోయింది. "ఎవరబ్బా! నన్ను పేరెట్టి పిలుస్తున్నారు?" అనుకుంది శాంత

ఇంతలో శాంతముందు ఓ స్త్రీ ఆకారం దూకింది పైనుంచి మళ్ళీ అదే పిలుపు. అదే చనువు. ఈ మారు భుజం మీద చెయ్యివేసింది ఆ స్త్రీ ఆకారం అతి చనువుగా

శాంత ఉలికిపడింది. ఎదురుగా నవ్వుతూ నిలబడిన రాధను చూసి ఆశ్చర్యపోయింది చదువుకునే రోజుల్లో పీలగా ఉండే రాధ ఇప్పుడు గుమ్మడి పండులాగా బొద్దుగా ఉంది మనిషి గుర్తుపట్టలేనంతగా మారిపోయింది,

రాధ అతి సామాన్యమైన కుటుంబంలో పుట్టింది కాని శ్రీమంతుని భార్య అయినట్లుగా ఆమె ఒంటిమీదున్న నగలు, పట్టుచీర కొట్టొచ్చినట్లు చెపుతున్నాయి. రైలు కదిలింది

"ఏమిటే' శాంతా! నన్ను గుర్తుపట్టలేదా? నేను రాధని" అంది రాధ తనను తానుగా పరిచయం చేసుకుంటూ

శాంతకి రాధకు మధ్య "ఏమే!" అనేంత చనువు ఎప్పుడూలేదు, కాని ఇప్పుడు డామె "ఏమేశాంతా!"అంటుంటే కాస్త ఎబ్బెట్టుగా అనిపించింది శాంతకు. అయినా పైకి తొణకకుండా "బాగున్నావా?" అంది పలకరింపుగా చిరునవ్వు నవ్వుతూ.

"ఎందాకా?" అంది రాధ రాళ్ళనెక్లెస్ సవరించుకుంటూ

"హైదరాబాద్" ముక్తసరిగా జవాబిచ్చింది శాంత

"అలాగా! నేనూ హైదరాబాదే! ఏమిటో వెధవది ప్లెన్ టికట్టు దొరకలేదు ఈ వెధవ ఫస్టుక్లాసులో ప్రయాణం చెయ్యాలంటే నాకు చెడ్డ చిరాకు." అంది రాధ చిరాగ్గా ముఖంపెట్టి.

రాధ మాటలు వింటోంది శాంత. మళ్ళీ రాధే మొదలుపెట్టింది.

"ఒక్కదానివే ప్రయాణం చేస్తున్నట్లున్నావ్ భయం వెయ్యదూ!" అని శాంతని ఎగాదిగా చూసింది రాధ.


శాంత అతి సింపుల్‌గా ఉంది. సాదా ప్రింటెడ్ శారీ, మెళ్లో మంగళసూత్రం గొలుసు, నల్లపూసల గొలుసు, ఒక చేతికి రెండుజతల బంగారు గాజులు, మరొకచేతికి వాచీ.

తన తాహతుముందు శాంత అతి సామాన్యంగా అనిపించింది రాధకు. గర్వం తలెత్తింది ఫస్టుక్లాసు కంపార్టుమెంటు కావడంతో జనం అట్టే లేరు. పిచ్చాపాటీ రాధే మాట్లాడింది. శాంత అతి క్లుప్తంగా జవాబులు చెప్పింది

"ఈ రవ్వల దుద్దులు మావారు నాబర్తుడేకి ప్రజంటు చేశారు ఎలా ఉన్నాయ్ శాంతా!" అంది రాధ తన దుద్దులు చూపిస్తూ.

"చాలా బాగున్నాయ్" అంది శాంత వాటిని చూసీ చూడకుండా.

శాంత తననిచూసి అసూయపడు




తున్నట్లుగా అనుకుంది రాధ. "శాంతకి ఇంత ఖరీదుగల వస్తువులు చూపించటం నాదే పొరపాటు" అనుకుంది కూడా. ఆమె లేమికి రాధ కొంచెం జాలిపడ్డది మాట మారుస్తూ "అన్నట్లు హైదరాబాద్ లో ఎక్కడుంటున్నావ్? పిల్లలా? స్టేషనుకు మీవా రొస్తారా? ఒకవేళ మీ వారు స్టేషనుకు రాకపోయినా నేను మా కారులో నిన్ను దింపుతాలే " అంది రాధ అభయహస్త మిస్తూ.

"థాంక్స్ ఫరవాలేదు. మావారూ పిల్లలూ స్టేషనుకు రాకపోయినా నేను వెళ్ళగలను అలవాటైన ఊరేగా!" అంది శాంత.

"ఏమిటే శాంతా? మరీ అంత బిడియ పడిపోతావ్ స్నేహితులం. నాకుకారుంటే నీకూ ఉన్నట్లే. మరీ అంత మొహమాట మైతే ఎలా చెప్పు? అన్నట్లు మీరుండే దెక్కడ? అయినా మా డ్రైవరుకు ఊరంతా కొట్టిన పిండేలే" అంది రాధ గుక్కతిప్పుకోకుండా "స్టేషనుకు దగ్గిరే" అంది శాంత సామాన్లు దింపుతూ

స్టేషన్లో దిగి రాధ ఆత్రుతగా అటూ యిటూ చూసింది భర్తకోసం. స్టేషనుకు రాధ భర్త రాలేదు. శాంత భర్తకూడా రాలేదు.

రాధ చాలా చిరాకుపడిపోయింది. మరి భర్త స్టేషనుకు రానందుకో! కనీసం డ్రైవర్ని పంపనందుకో

"నేను వెళ్ళొస్తా రాధా. ఇదుగో మా యింటి ఎడ్రస్ తప్పండా రా!" అంటూ కూలివాడి వెనకాల వెళ్ళిపోయింది శాంత.

రాధ అవమానంతో క్రుంగిపోయింది. చిన్నబోయింది.

నాల్గురోజుల తరువాత పిల్లల్ని స్కూలుకు పంపించి, తీరుబడిగా శాంత యింటికి వెళ్ళింది రాధ.

యిల్లు చిన్నదైనా యింటిముందున్న కాస్త స్థలంలో ఏవేవో పూలమొక్కలు పెట్టింది శాంత అవి బరువుగా విరబూసి ఉన్న చిరుగాలిగా ఊగులాడుతున్నాయి హాయిగా వాకిట్లో లక్షణంగా ముగ్గుపెట్టి ఉంది. పచ్చగా పసుపుపూసి ఎర్రబొట్లు పెట్టి పండుముత్తైదువులా ఉంది గుమ్మం గడపకు మామిడాకుల తోరణాలు కట్టి ఉన్నాయి రాధ తన కళ్ళు చక్రాల్లా గిర గిరా తిప్పి చూపింది ఆ యింటిని

ఆశ్చర్యపోయింది. కాలింగ్ బెల్ నొక్కింది.

శాంత తలుపు తెరిచింది తలంటి పోసుకుని వదులుగా జడవేసుకుంది. పసుపు పూసుకున్నట్లుంది ముఖాన పచ్చటి ముఖాన కానీ అంతబొట్టు ఎర్రగా అప్పుడే ఉదయిస్తున్న సూర్యుడులాగా ఉంది శాంత ముఖం తెలుగుదనమంతా ఈమే సంత రించుకుందా! అనిపించేట్లుంది శాంత, శాంత యిల్లు.

చిరునవ్వుతో అతిధిని లోపలికి ఆహ్వానించింది శాంత. పొంకంగా తీర్చిదిద్ది నట్లుంది లోపల అనవసరపు ఆడం బరంగా ఖరీదైనసామానులు లేకపోయినా ఇల్లు శుభ్రంగా ఉంది.

"మంచినీళ్ళు కావాలా?" అంది శాంత ఆదరంగా

మంచినీళ్ళడిగినందుకు ఛీదరింపుగా ముఖం పెట్టింది రాధ.


"ఒద్దులే! ఇప్పుడే ఫ్రిజ్‌లో కోక్ తాగి వస్తున్నా. నేవచ్చేటప్పటికి ఏం చేస్తున్నావ్? పడుకున్నావా? ఏమైనా ఇంగ్లీషు మ్యూజిక్ రికార్డ్సు వింటూ ఎంజాయ్ చేస్తున్నావా?" అంది రాధ విలాసంగా అటూ ఇటూ పరికించిచూస్తూ.

"అబ్బే! అంత తీరుబడికూడానా? పిల్లలొచ్చే వేళైందిగా! వడలువేద్దామని పప్పు రుబ్బుతున్నా" అంటూ చెయ్యి కొంగుకు తుడుచుకుంది శాంత నవ్వుతూ.

"ఏం! గ్రైండరు కొనలేదా? ఓవంట మనిషిని పెట్టుకోలేక పొయ్యావా? నేనైతే వెధవ పని చెయ్యలేనబ్బా! పిల్లలపన్లు చెయ్యడానికి ఆయా ఉంది, వంటపనికి వంటవాడున్నాడు పాచిపనికి పనిమనిషి తప్పదుగా! తోటపనికి మాలి ఎట్లాగూ ఉండాల్సిందే! మనిషై పుట్టాక అన్నీ అనుభవించాలి. ఆనందించాలి అదే నా పాలసీ. మనం దాచి ఎవరికి పెట్టాలి? పిల్లలంటావా? వాళ్ళు పెద్దవాళ్ళై వాళ్ళే సంపాదించుకోవాల్సిందే!" అంది రాధ తన హోదాని ఆకాశానికి ఎత్తిపడుతూ

తనను చిన్నబుచ్చి, గుచ్చిగుచ్చి మాట్లాడుతూ, ఎత్తి పొడుస్తున్న రాధను చూస్తే శాంతకు కోపానికి బదులు జాలేసింది "మనదేశంలో చాలామంది స్త్రీలు లేనిపోని ఘోషులకు ఎందుకుపోతారో," అని నిట్టూర్చుకుంది శాంత తనలో తానే.

"పిచ్చిమనిషి, నౌకర్లు చాకర్లుఉంటేనే హోదా అనుకుంటోంది. అది గొప్పకు గీటురాయనుకుంటోందే కాని, ఈ పిచ్చి పిచ్చి ఆడంబరాలవల్ల తను ఆప్యాయత, అనురాగాలకు దూరమౌతున్నానన్న నగ్న సత్యం గ్రహించటంలేదు తనపిల్లల్ని.




యింటిని తన చేతుల్తో తీర్చిదిద్దుకుంటే ఉండే తృప్తి ఎప్పుడూ రుచి చూపినట్లు లేదు" రాధ అమాయకత్వానికి జాలి పడింది శాంత రాధనే నిశితంగా చూస్తూ కూచుంది. రాధ ప్రతిమాటలోనూ తన హోదాని, ఇంటిని, నగల్నీ వివరించి చెప్పింది తను కూచున్న కాసేపట్లో.

"సారీ! రాధ! పిల్లలు ఆయనా వచ్చే వేళైంది క్షణంలో టిఫినుచేసి పెట్టొస్తా. అందాకా ఈఆల్బం చూస్తూండు "అంటూ లోపలకు వెళ్ళి, పది నిమిషాల్లో కాఫీ టిఫిను పట్టుకుని వచ్చింది.


"ఏమే! మీ వారు పెద్దపులా ఏమిటి? గడగడలాడి పోతున్నావ్? ఆయనంటే అంత భయమా?"

"లేదు. భక్తి గౌరవం" అంది చిరు నవ్వుతో శాంత.

శాంత ఉత్తపాత చింతకాయ పచ్చట్లా కనిపించింది రాధకు. తనకంటే రాధ ఎంతో కిందగా, తను ఎంతో ఉన్నతంగా అనిపించింది రాధకు కాస్తగర్వం కూడా కలిగింది, తృప్తిగా ఫీలయింది రాధ శాంత అందించిన కాఫీ తాగుతూ "మీ వారెక్కడ పని చేస్తారే!" అంది రాధ.

"B H E.L,"

"అలాగా! మావారు అక్కడే! బహుశః మా వారిని తెలిసే ఉండొచ్చు మీ వారికి. పెద్ద ఉద్యోగికదూ! మా వారు ఒక్కరోజు వెళ్ళకపోతే ఆఫీసువర్కంతా ఆగిపోవాల్సిందేట. ఏ పని కావాల్సొచ్చినా మా వారి వెంటబడి బ్రతిమలాడుతారుట" శాంత అడక్కపోయినా రాధ తన భర్తయొక్క గొప్పతనం చెప్పుకు




చేతిని ఆప్యాయంగా నొక్కాను. పాప కూడా ఆర్తితో మెడచుట్టూ చేతులు వేసింది. మరుక్షణం తెలివి వచ్చింది. ఎవరి పిల్లో! ఏదో తెలియని తనంతో యథాలాపంగా పిలిచిన పిలుపుకు పెళ్ళి పెటాకులు లేని నేను బంధం పెంచుకుంటున్నా నేమిటి?

ఒక్క నిమిషమన్నా ఊరుకోకుండా ఏవేవో ప్రశ్నలు వేస్తోంది పాప. నా గాజులు, వాచీ, ఉంగరం అన్నింటినీ పరిశీలించి అన్నిటి గురించీ అడుగుతోంది. నవ్వుతూ ఆపిల్ల ప్రశ్నలన్నింటికి ఓర్పుగా సమాధానాలు చెప్పసాగేను. అంత ఓర్పుగా చెప్పగలుగు తున్నందుకు నాకే ఆశ్చర్యం అనిపించింది.

"ఇదేమిటి?" మేము కూర్చున్న దుప్పటి గళ్ళని చూపించి అడిగింది. ఏం చెప్పాలో తోచక "నువ్వు చెప్పగలవా?" అన్నాను.

"ఓ" అంది.

"మరి చెప్పు" ప్రోత్సాహంగా చూసాను.

"మరేమో అదేమిటంటే కిటికీ .. కదూ. మరేమో నాకుకిటికీ అంటే భయం. ఎందు కంటే కిటికీలోంచి బయటికి వెళ్ళ లేం కదా."

ఉత్సాహంతో చెప్పటానికి మొదలు పెట్టిన పాప తీరా చెప్పాక ఓగులుగా ముఖం పెట్టింది. చాలాసేపు ఏంమాట్లాడ లేదు.

నేను పెళ్ళి సందడిలో మునిగి పోయాను. పెళ్ళికూతురు, పెళ్ళి కొడుకు తలంబ్రాలు పోసుకుంటున్నారు. అందరూ వాళ్ళకి ప్రోత్సాహం యిస్తున్నారు. చూడ టానికి సరదాగానే ఉన్నా అన్ని బియ్యం

సరదాలు, సంప్రదాయాల పేరిట దండగ చేసుకొంటున్నామే అనిపిస్తుంది.

కొద్ది సేపటికి పాపగుర్తొచ్చి చూస్తే నా తొడమీద తలపెట్టి నిద్రపోతుంది. నిద్రలో ఏడ్చిందో ఏమో కన్నీటి చారికలు కనిపించుతున్నాయి.

ఈలోగా పెళ్ళి అయిపోయినట్టుంది. చదివింపులు అవుతున్నాయి. ఒక్కొక్కరే వెళ్ళిపోతున్నారు.

పాప ఎవరిదో నా దగ్గర ఉండి పోయింది. వాళ్ళ వాళ్ళు వెతుక్కుంటూ రేమోనని గాభరా పడ్డాను. ఒక్కొక్కరినే పరిశీలించాను. ఎవరూ పాపగురించి వెతుక్కుంటున్నట్లు కనిపించలేదు. సరోజినీ వాళ్ళ అమ్మఅయినా కనిపిస్తే బాగుండును అని ఆమెకోసమని పందిరంతా కళ్ళతోనే గాలించాను. అనుకోకుండా ఆవిడే నా వైపు వస్తూ కనిపించింది.

"ఏమీ అనుకోకమ్మా! ఈ హడావుడిలో పనంతా నామీదే పడింది. సరోజినికి మాట్లాడటానికి కుదరదు. తర్వాతెప్పుడైనా వస్తే కబుర్లు చెప్పుకోవచ్చు-సరోజిని కొన్నాళ్ళు ఇక్కడే ఉంటుంది." అంటూ దగ్గరకొచ్చారు. నా ఒడిలోని పాపని చూసి "ఇదేమిటి శైలులావుంది? నీ దగ్గరకెల్లా చేరింది!" అని గాభరా పడినట్లయి ఓ రెండడుగులు అటూ యిటూ తిరిగి "ఒరేయ్ రవణా! వీడెక్కడికి పోయాడో! ఒసేవ్ సావిత్రీ? ప్రక్కింటి తులసత్తయ్యని ఎక్కడుందో పిల్చుకురా. వసారాలోగానీ వుందేమో కేకెయ్యి. వాళ్ళ శైలు యిక్కడికి వచ్చేసిందని చెప్పు" అంది. ఆవిడ హడావుడి చూస్తే నాకు ఆశ్చర్యం కలిగింది.

ఇంకా ఆశ్చర్యంలోంచి తేరుకోక ముందే బైటనుండి తుఫాన్లా ఒకావిడ వచ్చి "ముదనష్టపు పిల్లా ..ముదనష్టపు పిల్లాని....ఎన్ని కళ్ళతోచూసినా తప్పించుకు పోతుంది. ఈ వెర్రిగుంటతో బాధ పడలేక పోతున్నా నమ్మా" అంటూ నిద్ర పోతున్న పిల్లనే రెక్కపట్టుకు లాక్కుపోయింది. నిద్రలో ఉలికిపడి కెవ్వున కేక పెట్టి నావైపు చెయ్యిచాచి గింజుకుంటూ ఏడ్వసాగింది. రెండోచేత్తో వీపు మీద మరో రెండు వడ్డించి తిడ్తూ లాక్కుపోయింది. ఆవిడ నోటి ధాటికీ, విసురుకి అక్కడి వాళ్ళంతా అలవాటుపడిపోయారో ఏమో ఎవరూ నోరెత్తకుండా గమ్మున కళ్ళప్పచెప్పి ఉండిపోయారు.

నాకు మాత్రం కడుపులో దేవి నట్లయింది. "నువ్వు కూడా తినవూ" అన్న ఆ పాప కళ్ళముందు కదిలింది. అంత వరకూ సందడిగావున్న ఆ పెళ్ళి పందిట్లో ఓ నిమిషం భయంకర నిశ్శబ్దంఅల్లుకుంది.

సరోజిని వాళ్ళమ్మ అలవాటైన ధోరణిలో అటువైపు చూసి "ప్చ్! పాపం" అంది. ప్రశ్నార్థకంగా ఆమె ముఖంలోకి చూశాను. నా ముఖంలోని కుతూహలం గమనించి చెప్పింది—

"శైలూ వాళ్ళమ్మ శైలు తర్వాత పురిట్లో చనిపోయింది. పసిపిల్ల కూడా దక్కలేదు. శైలుకి తల్లి దగ్గర విపరీతమైన చేరిక. క్షణం వదిలేదికాదు. అన్నం నీళ్ళు అన్నీ వాళ్ళమ్మే యివ్వాలి దాంతో బాగా బెంగపడిపోయింది. ఇంకా ఆపిల్లకి బెంగతీరకుండానే, భార్యపోయినాక ఏడాది తిరక్కుండానే మరో పెళ్ళి చేసుకున్నాడు. తల్లీదండ్రీ కూడా దూరం కావటంతో

పోయింది.

శాంత పిల్లలు స్కూలునుంచి వచ్చారు. బూట్లు విప్పి ఒకపక్కగాపెట్టి లోపలికి వచ్చారు.

"ఇది బేబీ. వీడు బాబు" అని రాధకు పరిచయం చేసింది శాంత. పిల్లల్నిద్దర్నీ ఆప్యాయంగా దగ్గిరకు తీసుకుంటూ. వాళ్ళిద్దరూ కడిగిన ముత్యాల్లా, ఆరోగ్యంగా ఉన్నారు.

"నమస్తే ఆంటీ" అన్నారు ఎంతో నమ్రతగా.

రాధ కళ్ళముందు తన ఐదుగురు సంతానం మెదిలింది. మాసిపోయిన బట్టల్తో. దుమ్ముకొట్టుకున్న బూట్లతో. స్కూలునుంచి రాగానే బట్టలైనా మార్చుకోకుండా. తన్నుకుంటూ, గుద్దుకుంటూరు. ఇల్లంతా నానా కచడా చేస్తారు తన పిల్లలు శాంత పిల్లలు పక్క పక్కగా నిలచారు. రాధ ముఖం చిన్నబోయింది."వెళ్ళొస్తానే శాంతా!" అంటూ లేచింది రాధ.

శాంత ఎంతో ఆప్యాయంగా. "ఉండు రాధా! మా వారొచ్చే వేళైంది పరిచయం చేస్తా" అని అంటూండగానే రంగనాథం వొచ్చాడు! అతని ముఖం ప్రశాంతంగా ఉంది. పొద్దుటినుంచీ పనిచేసి అలసినట్లే లేదు అతనిముఖం. చిరునవ్వు నవ్వుతూ వచ్చిన భర్తకు, ఎంతో ఆనందంతో ఎదురెళ్ళింది శాంత. బ్రీఫ్ అందుకుంది. కళ్ళతోనే పలకరించుకుని పులకరించారు ఆ దంపతులు.

తన భర్తకూడా అలాగే నవ్వులు చిందిస్తాడేమో? కాని తను ఎప్పుడూ ఇలా ఎదురు వెళ్ళలేదు. ఆయన ఆఫీసుకు వెళ్లేటప్పటికి తను నిద్రలేవదు. ఆయన వచ్చే వేళకు తను ఎక్కడికో ఒకచోటికి వెడుతుంది. తన తప్పులు తనకు తెలియకుండానే ముళ్ళలాగా గుచ్చుకుని రాధని బాధించాయి.

"ఈమే నా స్నేహితురాలు రాధ. ఈ ఊళ్ళోనే ఉంటున్నారట." భర్తకు పరిచయం చేసింది శాంత.

రాధ ఉలికిపడింది. ఈ లోకంలోకొచ్చి ప్రతినమస్కారం చేసింది.

"నేను వెడతానే శాంతా" అంటూ లేచింది రాధ.

"ఉండండి రాధగారూ!" అంటూ గుమస్తాని పిలిచి, "వీరిని వాళ్ళింటిదగ్గిర దింపి మీరుకూడా ఇంటికెళ్ళొచ్చు. రేపు త్వరగా రండి." అన్నాడు రంగనాథం.

"యస్ సార్" అన్నాడు గుమాస్తా.

ఆ పరిచయమైన గొంతు వినగానే తలెత్తి చూసింది రాధ.

రాధ ముఖాన కత్తివాటుకు నెత్తురు చుక్కలేదు.

అయితే నా భర్త శాంత భర్తదగ్గిర గుమాస్తానా? కాళ్ళకింద భూమి దిగిపోతున్నట్లుగా, ఎంతో ఎత్తుగాఉన్న తను అమాంతం కిందపడి తునాతునకలైపోతున్నట్లుగా అనిపించింది రాధకు.

అతి కష్టంమీద ఎండిపోతున్న పెదాలు తడుపుకుంటూ పళ్ళు బిగబట్టుకుని"వెళ్ళొస్తానమ్మా! వెళ్ళొస్తాసార్" అంటూ చకచకా బైటికి పరుగుతీసింది రాధ.

శాంతకి రంగనాథానికి రాధ అలా అమాంతం ఎందుకు పరుగుతీసిందో, రాధ తనని "ఏమే!" అనకుండా, అమ్మా అని ఎందుకు సంబోధించిందో అర్థంకాక అలా చిత్తరువుల్లాగానుంచుండి పోయారు శాంత రంగనాథం. □